రూ.2 లక్షలతో బోరు ఏర్పాటు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం తర్లువాడ పంచాయతీ పరిధిలోని నగరపాలెం గ్రామంలో నిర్మాణం జరుగుతున్న రామాలయం అవసరాల నిమిత్తం గతంలో రిగ్ బోర్, ఎలక్ట్రికల్ బోర్ ఏర్పాటు కోసం సుమారు రూ.2 లక్షలు ఎంపీపీ నిధుల ద్వారా మంజూరు చేయడం జరిగింది. ఆ బోర్‌ను ఆనందపురం మండల ఎంపీపీ తండ్రి వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం కోసం గ్రామస్థులు చూపుతున్న సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మరుపిల్లి చిన్నారావు, రాయన రమణ, పిల్లా సూరిబాబు, పిల్లా వెంకట సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రష్యా బృందం గీతం సందర్శన

విశాలాంధ్ర - మధురవాడ: ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపిఎస్-ఎస్‌డిసి), రష్యన్ యూనియన్ ఆఫ్ ఇండస్ట్రీయ లిస్ట్స్ అండ్ ఎంట్రాప్రెన్యూర్స్ (ఆర్ఎస్‌పిపి) మధ్య నైపుణ్యాభివృద్ధిలో వ్యూహాత్మక భాగసామ్య ఒప్పందంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న రష్యా నిపుణుల బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ఆర్ఎస్‌పిపి డిప్యూటి ఛైర్మన్ ఇవానోవ్ మైఖేల్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సీతాశర్మ ఆధ్వర్యంలో నిపుణుల బృందం రాష్ట్రంలోని సాంకేతిక విద్య, బోధన విధానాలు, మూల్యాంకనం, పారిశ్రామిక శిక్షణ, ఉపాధి అవకాశలపై సుదీర్ఘంగా చర్చించింది. ముఖ్యంగా మెకానికల్, ఎలక్ట్రికల్, మెటలర్జి, వెల్డింగ్ టెక్నాలజీలకు సంబంధించిన సిలబస్‌ల, ప్రయోగశాలలను రష్యా నిపుణులకు తెలియజేశారు. గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు మాట్లాడుతూ నైపుణ్యం గల మానవ వనరులను అందించడానికి పరిశ్రమలతో కలసి పని చేస్తున్నామని తెలిపారు. గీతం అధ్యాపకులు 25కు పైగా పరిశోధనా ప్రాజెక్టులను నిర్వహిస్తున్నారని వారి పరిశోధనలకు 208 పేటెంట్‌లు పొందారని వివరించారు. ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించడానికి రూ.100 కోట్ల రూపాయలకు పైగా స్కాలర్ షిప్‌లను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, డీన్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి, అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ కె.కె.ప్రసాద్‌రావు, స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంత రామకృష్ణ, సీనియర్ ప్రొఫెసర్‌లు భరణి చంద్రకుమార్, రాజేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

నిద్రావస్థలో వైద్యాధికారులు

నకిలీ ఆర్ఎంపీలపై చర్యలేవి...?

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో బద్రిపేట గ్రామంలో కొద్దిరోజుల క్రితం వెలుగులోకి వచ్చిన కిడ్నీ వ్యాధిగ్రస్తులపై ప్రచురితమైన కథనాలలో నకిలీ ఆర్ఎంపీల పాత్ర ఎక్కువ ఉందని ఆ నోట ఈ నోట గుసగుసలాడుకుంటున్నారు. వైద్య ఆరోగ్య శాఖ వారు మొదట తూతూ మంత్రంగా వచ్చి ఏవేవో నాలుగు మాట్లాడి వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పి ఇప్పటివరకు కనీసం మండలంలో ఎంతమంది ఆర్ఎంపీలు ఉన్నారు ఎంతమంది నకిలీ ఆర్ఎంపీలు ఉన్నారు కనీసం గుర్తించకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. కొంతమంది నకిలీ ఆర్ఎంపీ వైద్యులు వచ్చీరాని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇదంతా తెలిసిన వైద్య ఆరోగ్యశాఖ కనీసం వారిపై చర్యలు తీసుకోకపోగా మాకేంటి సంబంధం అనే విధంగా వ్యవహరిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా చేయని వైద్యం మేము చేస్తాం అన్నట్టుగా నకిలీ ఆర్ఎంపీలంతా మూడు ఐవి ఇంజక్షన్లు ఆరు సెలైన్ బాటిళ్లతో అన్న విధంగా వైద్యం చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్యాధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంపై వైద్యాధికారులకు కావలసిన మొత్తంలో ముడుపులు అందుతున్నాయన్న ఆరోపణలున్నాయి. నెలసరి మామూలు దండిగా వస్తున్నాయని అందుకే ప్రజల ప్రాణాలు పోతున్నా ఇటువంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా వైద్యాధికారులు కళ్ళు తెరిచి ప్రజారోగ్యంపై దృష్టిసారించాలని స్థానికులు వాపోతున్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు

విశాలాంధ్ర - పెందుర్తి: ఆగస్టు 23, 24, 25 తేదీలలో ఒంగోలు నగరంలో జరుగనున్న సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు, సమితి సభ్యులు వై.రాంబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించిన గోడపత్రికను పెందుర్తి మండలం, వేపగుంట కూడలిలో చిరు వ్యాపారులతో కలిసి బుధవారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాసభలలో రాష్ట్రంలో ప్రజలు పడుతున్న సమస్యల పరిష్కారం, కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలు, దేశంలో ఎన్డీఏ పాలనలో చేస్తున్న ఓటు చోరీ, మత విద్వేషాలు, ప్రాంతాల మధ్య కుమ్ములాటలు గురించి చర్చిస్తామని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతోందని, వారి నుంచి దేశాన్ని కాపాడుకునే ఆవశ్యకత ప్రతి పౌరుడిపైనా ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజలు ఎదుర్కొనే దీర్ఘకాలిక సమస్యలపై పోరుబాటుకు శ్రీకారం చుడతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారస్థులు శ్రీను, గౌరీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు

విశాఖ పోర్టును సందర్శించిన రష్యన్ బృందం

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: ప్రభుత్వ, విద్యా రంగం, ప్రైవేట్ పరిశ్రమల ప్రతినిధులతో కూడిన 14 మంది రష్యన్ బృందం బుధవారం విశాఖపట్నం పోర్ట్ అథారిటీని సందర్శించింది. ఈ బృందానికి పోర్ట్ అధికారులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ బృందం సందర్శన ప్రధాన ఉద్దేశ్యం విద్య, శిక్షణ, పరిశ్రమ రంగాలలో భాగస్వామ్య అవకాశాలను పరిశీలించడం, అలాగే భారతీయ నైపుణ్య కార్మికులు రష్యాకు వెళ్లడానికి అనుకూలమైన అవకాశాలను కల్పించడం పరిశీలించారు. ఈ సందర్భంగా పోర్టు అధికారులు పోర్ట్‌లోని మౌలిక వసతులు, సరుకు నిర్వహణ సామర్థ్యాలు, ఆధునీకరణ, యంత్రీకరణ చర్యలు, కవర్డ్ స్టోరేజ్ సదుపాయాలు, సౌర శక్తి వినియోగం, పారిశ్రామిక అవసరాల కోసం మలిన జల శుద్ధి ప్లాంట్‌లు వంటి అంశాలను వివరించారు. ఈ సమాచారాన్ని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ కార్యదర్శి టి.వేణుగోపాల్ మీడియాకు విడుదల చేశారు.

వృద్ధురాలి కంట్లో కారం కొట్టి గాజులు చోరీ

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: గుర్తు తెలియని మహిళ ముఖానికి మాస్క్ ధరించి ఇంటిలోకి ప్రవేశించి, వృద్ధురాలు (94) కళ్లలో కారం కొట్టి, బలవంతంగా రెండు బంగారు గాజులు లాక్కొని పారిపోయిన సంఘటన నగరంలో జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు ఎంవీపీ క్రైం పోలీసులు వెంటనే స్పందించి, క్రైమ్ ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ఆమె కోసం గాలింపు చేపట్టారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితురాలిని గుర్తించి విచారించగా, ఆమె నేరాన్ని అంగీకరించి, దొంగిలించిన రెండు బంగారు గాజులు యధావిధిగా అప్పగించింది. నిందితురాలు పద్మను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరచగా, ఆమెను జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. ఈ కేసును నాలుగు గంటలలోనే చేదించిన ఎంవీపీ క్రైమ్ ఎస్ఐ టి.మార్, వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జి.వెంకటేశ్వరావు, కానిస్టేబుల్స్ ఎస్.హరి ప్రసాద్, ఎన్.జగత్ కిరణ్, ఎస్.సాయిలను ఉన్నతాధికారులు అభినందించారు.

భీమిలి ప్రింట్ మీడియా అసోసియేషన్‌కు సిపిఐ అభినందనలు

విశాలాంధ్ర - తగరపువలస: ప్రింట్ మీడియా అసోసియేషన్‌కు సీపీఐ నాయకులు అభినందనలు తెలిపారు. ప్రింట్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులుగా ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పిఆర్‌పి వర్మ, ప్రధాన కార్యదర్శిగా ఎస్.శ్రీనివాస్, విశాలాంధ్ర రిపోర్టర్ ఉపాధ్యక్షులుగా ఎల్.గణపతిరావు, సహాయ కార్యదర్శిగా ముద్దాడ అప్పలరాజులను సీపీఐ భీమిలి ఏరియా కార్యదర్శి కాను రాంబాబు, సహాయ కార్యదర్శి మోర అప్పలరాజులు అభినందించారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ నిజాన్ని నిర్భయంగా రాసేది పత్రికలేనని కొనియాడారు.

జనసేన బలోపేతానికి కృషి

విశాలాంధ్ర - ఆనందపురం: ప్రతి గ్రామంలో జనసేన పార్టీని బలంగా ముందుకి తీసుకుపోవాలని నేతలు పిలుపునిచ్చారు. పంచాయతీకి నలుగురు ముఖ్య నేతలు చొప్పున 7 పంచాయతీల ముఖ్యనాయకులతో ఆనందపురం మండల కమిటీ బుధవారం సమావేశమైంది. జనసేన పార్టీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కాలుష్య నియంత్రి మండలి డైరెక్టర్ డాక్టర్ సందీప్ సూచనలు, మండల అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు ఆదేశాల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో బోని, పేకేరు, శిర్లపాలెం, ముకుందపురం, చందక, గొట్టి పల్లి, కుసులవాడ, గ్రామపంచాయతీల ముఖ్య నాయకులతో సమావేశమై చర్చించారు. జనసేన నాయకులకు పార్టీ మరింత అండగా ఉంటుందని రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలంగా తీసుకెళ్లే విధంగా కృషి చేయాలన్నారు. ఈ నెల 30న విశాఖలో పార్టీ అధినేత నిర్వహించే సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, ఉపాధ్యక్షులు బాలు, వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, జానకృష్ణ, ఆదినారాయణ, శంకర్, భార్గవ్, హేమంత్, రాజు, బంగారు రాజు, తదితరులు పాల్గొన్నారు.

మాతృమరణాల నివారణ బాధ్యత వైద్యాధికారులదే

కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఆధునిక సాంకేతిక వైద్య పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికీ మాతాశిశు మరణాలు సంభవించడం పట్ల జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ వైద్యాధికారులను నిలదీశారు. ఏప్రిల్ 2025 నుండి జూలై 2025 వరకు జిల్లాలోని వివిధ ఆసుపత్రుల పరిధిలో చోటుచేసుకున్న మాతాశిశు మరణాలపై మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యా లయ సమావేశ మందిరంలో కమిటీ సమావేశంలో వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జగ దీశ్వరరావు ఏప్రిల్ 2025 నుండి జూలై 2025 మధ్యకాలంలో జరిగిన 3 మాతృ మరణాలపై కలె క్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతృమరణాలు ఇకముందు సంభవించకుండా చూసుకోవాల్సిన భాద్యత సంబంధిత ఆరోగ్య కేంద్రం యొక్క మెడికల్ అధికారిపై ఆధారపడి ఉంటుందన్నారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీలకు బర్త్ ప్లానింగ్ సక్రమంగా చేయాలని మరియు ఆయా గర్భిణీలకు ఆరోగ్య స్థితి పట్ల అవగాహన కల్పిం చాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సమన్వయ ఆరోగ్య అధికారి డా.శంకర్ ప్రసాద్, డా.అప్పారావు, జిల్లా సమన్వయ కర్త, ఎన్టీఆర్ వైద్య సేవ, శ్రీమతి రామలక్ష్మి, ప్రాజెక్ట్ డైరెక్టర్, డా.సౌమిని, గైనకాలజిస్ట్, డా.ఉషాప్రసాద్, సూపరింటెండెంట్, డా.రాధాకృష్ణ డిప్యూటీ సూపరిం టెండెంట్, డా.ఆర్.రమేష్, డా.లూసీ, డా.ఎన్.వి. సమత, ఎం.సత్యవతి, ప్రాథమిక, సామజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆహార ఉత్పత్తుల్లో నాణ్యత పాటించాలి

నగరంలో షీ టీమ్స్ విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణ దిశగా జీవీఎంసీ ఏర్పాటు చేసిన షీ టీమ్స్ (శానిటేషన్ అండ్ హెల్త్ ఎన్ఫోర్స్‌మెంట్ టీమ్స్) నగరంలో అన్ని జోన్లలో "ఈట్ రైట్ క్యాంపైన్" ద్వారా విస్తృతంగా తనిఖీలు నిర్వహించింది. ఈ మేరకు ఆహార ఉత్పత్తులలో నాణ్యత పాటించని వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అన్నారు. నగరంలో ప్రతి జోన్ పరిధిలో 2 షీ టీమ్స్ చొప్పున మొత్తం 16 షీ టీమ్స్‌ను ఈట్ రైట్ క్యాంపైన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగరంలోని హెూటల్స్, రెస్టారెంట్లు, బేకరీలు, వీధి ఆహార విక్రయ కేంద్రాలలో ఆహార నాణ్యత, పరిశుభ్రత పాటించని వారి నుండి, నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తున్న వారి నుండి అపరాధ రుసుం వసూలు చేయడం జరుగుతుందన్నారు. 71 హెూటళ్లకు, రెస్టారెంట్లకు, ఆహార విక్రయ కేంద్రాలకు నోటీసులు ఇవ్వగా 50 చోట్ల ఇప్పటికే రూ.68,600/- అపరాధ రుసుము వసూలు చేయడం జరిగిందని తెలిపారు. 1వ జోన్‌లో 8 చోట్ల తనిఖీలు నిర్వహించి 3 చోట్ల రూ.21,000/-, 2వ జోన్‌లో 11 చోట్ల తనిఖీలు నిర్వహించి 10 చోట్ల రూ 10,000/-, 3వ జోన్‌లో 11 చోట్ల తనిఖీలు నిర్వహించి 5 చోట్ల రూ 21,000/-, 4వ జోన్‌లో 10 చోట్ల తనిఖీలు నిర్వహించి 10 చోట్ల రూ.11,000/, 5వ జోన్‌లో 11చోట్ల తనిఖీలు నిర్వహించి 3 చోట్ల రూ.4,000/-, 6వ జోన్‌లో 7 చోట్ల తనిఖీలు నిర్వహించి 6 చోట్ల రూ 7,800/-, 7వ జోన్‌లో 6 చోట్ల తనిఖీలు నిర్వహించి 3 చోట్ల రూ 1300/-, 8వ జోన్ లో 12 చోట్ల తనిఖీలు నిర్వహించి 10 చోట్ల రూ 11,000/-లు అపరాధ రుసుములు వసూలు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

డిగ్రీ కళాశాల సిబ్బంది నిరసన

విశాలాంధ్ర - భీమిలి: స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నోటికి చేతులు అడ్డంపెట్టుకొని వినూత్న పద్ధతిలో నిరసన చేపట్టారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బదిలీలను వెంటనే చేపట్టాలని, జీవో నెంబర్ 42 రద్దు చేయాలని, ఐఆర్ ప్రకటించాలని, డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ పోస్టులను భర్తీ చేయాలని యుజిసి నిబంధనలకు లోబడి అధ్యాపకుల రీడిసిగ్నేషను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 29వ తేదీన విజయవాడలో ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విశాఖ జిల్లా జిసిజిటిఏ అధ్యక్షులు డాక్టర్ చీడి విష్ణుమూర్తి పిలుపునిచ్చారు.

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం

వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను అమరావతి టెక్ పార్కు నుంచి వర్చువల్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. విశాఖపట్నం, విజయవాడ, రాజమహేంద్రవరం, అనంతపురం, తిరుపతిలో ఏర్పాటు చేసిన స్పోక్ (స్వతంత్ర హబ్) సెంటర్లను రిమోట్ ద్వారా మీట నొక్కి ముఖ్యమంత్రి ప్రారంభించారు. విశాఖపట్నం వి.ఎం.ఆర్.డి.ఏ. డెక్ భవనంలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్ సెంటర్ నుంచి వర్చువల్‌గా భాగస్వామమైన ప్రభుత్వ విప్‌లు వేపాడ చిరంజీవిరావు, గణబాబు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఏపీ గ్రోవర్స్ ఆయిల్స్, సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జి, ఏయూ రిజిస్ట్రార్ ధనుంజయరావు, అర్సెల్లార్ మిట్టల్, దివిస్, జీఎంఆర్ గ్రూపు సంస్థల ప్రతినిధులు, సీఐఐ ప్రతినిధులు, జిల్లాలోని వివిధ పరిశ్రమల నిర్వాహకులు, అధికారులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు అర్హులకు ఇవ్వాలి



విశాలాంధ్ర - మల్కాపురం: పశ్చిమ నియోజకవర్గం 62వ వార్డులో అచ్చయ్య నాయుడు తోటలో టిట్కో ఇళ్లు సుమారు 5000 పైగా ఉన్న ఇళ్లు అర్హులుగా గుర్తించబడినా ఇంకా అర్హులకు ఇవ్వకపోవడం సిగ్గుచేటని సీపీఐ పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ, సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు అన్నారు. నాయుడు తోట, ములగాడ గ్రామంలో ఉన్న గృహ సముదాయాలను సందర్శించి మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు డీడీలు కట్టి ఇవ్వలేదని అదేవిధంగా 59వ వార్డులో ఉన్న ములగాడ ప్రాంతంలో సుమారు 3000 పైగా ఉన్న ఇళ్లు అర్హులకు ఇవ్వకపోవడం దుర్మార్గ చర్య అన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వాలు అర్హులుగా గుర్తించిన వారికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాక్ట్స్ కాలేజీలో రాజీవ్ గాంధీ సద్భావన దివాస్

విశాలాంధ్ర - సాగర్ నగర్: జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో ఎండాడలో అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (యాక్ట్స్) కాలేజ్‌లో మేరా యువ భారత్ (కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా మంత్రిత్వ శాఖ), సమశ్రేయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ సద్భావన దివాస్ జరిగింది. ముఖ్య అతిథిగా స్కూల్ ఆఫ్ జర్నలిజం (న్యూఢిల్లీ) ఛైర్మన్ ఎన్.నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా వున్న సమయంలో దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీకి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచారని పేర్కొన్నారు. మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత యువత దేశానికి వెన్నెముక అని, మన దేశంలో ఉన్న యువత ప్రపంచంలో ఎక్కడా లేరన్నారు. ఈ కార్యక్రమంలో సమశ్రేయ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఆర్.లీలా ప్రసాద్ రెడ్డి, యాక్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.పద్మారావు, వైస్ ప్రిన్సిపాల్ పి.అప్పలరాజు, లైజనింగ్ ఆఫీసర్ డాక్టర్ ఉప్పాడ వెంకటరమణ పాల్గొన్నారు.

ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని ఢీకొన్న విద్యార్థులు

ప్రమాదంలో విద్యార్థులకు గాయాలు

కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం

విశాలాంధ్ర - ఆనందపురం: శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల యజమాన్యంపై విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలలో కాకుండా దూర ప్రాంతంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురయ్యారని అదే కళాశాలలో ఏర్పాటు చేసినట్లయితే ప్రమాదం జరగకుండా ఉండేదని వాపోయారు. ఆనందపురం మండలంలో గంభీరం ఆర్టీవో కార్యాలయం రోడ్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు, ఒక వాహన డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి అనందపురం మండలం బంటుపల్లి కల్లాలలో ఉన్న వివేకానంద జూనియర్ కళాశాల యాజమాన్యం గురువారం ఫ్రెషర్స్‌డే కార్యక్రమం కళాశాల ప్రాంగణంలో కాకుండా నేషనల్ హైవే పక్కన ఉన్న గంభీరం శ్రీ కన్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అనంతరం తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. గంభీరం ఆర్టీవో కార్యాలయం రోడ్డు సమీపంలో ఆగి ఉన్న బొలెరో వ్యాన్ డ్రైవర్ వెస్ట్ బెంగాల్‌కు చెందిన సుమన్ (35) రహదారి పక్కన నిలిచి ఉండగా, అతివేగంగా వచ్చిన బైకు అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్‌తో పాటు వివేకానంద జూనియర్ కళాశాల ముగ్గురు విద్యార్థులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై గాయపడిన విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులను బస్సులపై సురక్షితంగా తరలించకపోవడం, నిర్లక్ష్యంగా బయటకు పంపడం వల్లే ప్రమాదం జరిగిందని వారు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఒక్కసారి ఆలోచిద్దాం - మంచి సంస్కృతి నిర్మిద్దాం

- పెందుర్తి పోలీసుల అవగాహన యాత్ర
- రికార్డింగ్ డ్యాన్సులకు చెక్

విశాలాంధ్ర - పెందుర్తి: సమాజంలో వేగంగా వ్యాపిస్తున్న అసభ్య ప్రదర్శనలు, ముఖ్యంగా రికార్డింగ్ డ్యాన్సుల రూపంలో మహిళలను అవమానపరిచే చెడు అలవాట్లకు చెక్ పెట్టేందుకు పెందుర్తి పోలీసులు చర్యలు చేపట్టారు. ఇన్స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ నాయకత్వంలో ప్రజల్లో చైతన్యం కలిగించే ప్రత్యేక అవగాహన యాత్రను పోలీసులు ప్రారంభించారు. వేపగుంట, పెందుర్తి జంక్షన్, నరవ తదితర రద్దీ ప్రాంతాల్లో పెద్దపెద్ద కటౌట్లు ఏర్పాటు చేశారు. వీటిపై ప్రతీ ఒక్కరికీ ఆలోచన రేపేలా సందేశాలను ప్రదర్శించారు."ఒక్కసారి ఆలోచించండి - ఇది సంస్కృతా? అసంస్కృతా? "ఆడవారితో అశ్లీల డ్యాన్సులు - సమాజానికి మచ్చ!" "మీ ఇంటి తల్లి, అక్క చెల్లి స్టేజీ పైన ఉంటే మీ మనసు అంగీకరిస్తుందా?" "ఇది వినోదం కాదు - అసభ్యత" "ఆడవారిని అవమానపరిచే ప్రదర్శనలు చేయడం, చేయించడం నేరం" "నవతరానికి మంచిని చూపుదాం - చెడు అలవాట్లను ఆపుదాం" అంటూ కటౌట్లపై స్లోగన్లు ప్రదర్శించారు. దీనిపై స్థానికులు సానుకూలంగా స్పందిస్తున్నారు. ఇలాంటి చెడు సంప్రదాయాలు తొలగితే మన పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందని ఇది సమాజానికి ఎంతో ఉపయోగకరమైన ప్రయత్నం" అని పలువురు అభిప్రాయపడ్డారు. పోలీసుల చర్యలను ప్రశంసిస్తున్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ దార్డికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ సం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	విజయ్‌బాబు రౌతుల, ఈశ్వరరావు రౌతుల, సోఫీ ఫిలిప్ రౌతాల LP0000000032998 & LP0000000064844	24-మార్చి-25 09- మార్చి-25 నాటికి రూ.810394 & రూ..220973	ఆంధ్రప్రదేశ్-530017, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం సబ్-రిజిస్ట్రేషన్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలు, చిన వాల్తేర్ గ్రామం, కర్ణటవారి వీధి, సర్వేనం.36 భాగంద్వారా వ్యాపించి యున్నది, పెద వాల్తేర్ ఏరియా వద్ద ఉన్నది. డోర్ నం.4-23-4, అసెస్‌మెంట్ నం.32768తో కలిసియున్న స్థలం యొక్క స్థిర ఆస్తి మొత్తంగా. హద్దులు: ఉత్తరం: దల్లి పైడితల్లి గద్ది ఇల్లు, దక్షిణం: 6 అడుల దారి, దాని తర్వాత కె.వెంకటరెడ్డి ఇల్లు, తూర్పు: పెదంటియ కొండారెడ్డి ఇల్లు, పడమర: సిమెంట్ రోడ్డు.	లాంఛన స్వాధీనత స్వాధీనత తేదీ: 18-ఆగస్టు-2025

తేదీ: 21.08.2025
ప్రదేశము: విశాఖపట్నం
అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్రానిది ఆపరేషన్ సైలెంట్ కిల్లింగ్

విశాలాంధ్ర - పెందుర్తి : విశాఖ స్టీల్‌పై కేంద్రానిది ఆపరేషన్ సైలెంట్ కిల్లింగ్, ఆదుకోవడం పచ్చి అబద్ధం, ఉద్ధరించడం అంతా బూటకం, ప్రైవేటీకరణ లేదంటూనే ప్లాంట్‌లో 44 ఈవోఐలకు ప్రైవేట్ కాంట్రాక్టర్లను పిలవడం దారుణమని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా విమర్శించారు. బుధవారం ఆయన పెందుర్తిలో మీడియాతో మాట్లాడుతూ ప్లాంట్ ను చంపే కుట్రలో భాగంగా 5 వేల మంది కార్మికులను తొలగించారనీ మండి పడ్డారు. ప్లాంట్లో కీలక పనులను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడుతున్నారని పూర్వవైభవం అంటూ ఇదెక్కడి ద్వంద్వ వైఖరి అని ప్రశ్నించారు ఇది స్టీల్ ప్లాంట్ యాజమాన్యపు దుర్మార్గపు చర్యకు నిదర్శనమన్నారు. ప్రైవేట్ భాగస్వామ్యాన్ని వెనక్కు తీసుకొనే విషయంలో స్టీల్ ప్లాంట్ కార్మికుల పక్షాన కాంగ్రెస్ మరోదశ పోరాటానికి సిద్ధమని ఆయన హెచ్చరించారు.

అమెజాన్ దేశవ్యాప్తంగా 150,000 కాలానుగుణ పని అవకాశాలను సృష్టిస్తుంది

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఈ కాలానుగుణ పని అవకాశాలు భారతదేశం అంతటా 400కి పైగా నగరాల్లో సృష్టించబడ్డాయి. వేలాది మంది మహిళలు మరియు 2 వేలకు పైగా అసోసియేట్స్ వైకల్యాలు ఉన్నాయి. అమెజాన్ ఇండియా ఈ రోజు తన ఆపరేషన్స్ నెట్‌వర్క్ ఆఫ్ నెరవేర్పు కేంద్రాలు (ఎఫ్‌సి), సార్ట్ సెంటర్లు, లాస్ట్ మైల్ డెలివరీ స్టేషన్లలో 150,000 కంటే ఎక్కువ కాలానుగుణ పని అవకాశాలను సృష్టించినట్లు ప్రకటించింది, ఎందుకంటే రాబోయే పండుగ కాలంలో మిలియన్ల మంది వినియోగదారులకు సేవ చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. ముంబై, ఢిల్లీ, పూణే, బెంగళూరు, హైదరాబాద్, లక్నో, కోచిన్, కోయంబత్తూర్, ఇండోర్, రాయ్‌పూర్, జాలందర్‌హార్, జోధ్పూర్, రాంచీ, అనాంత్‌నాగ్, జెల్గేవాస్ వంటి నగరాలతో సహా భారతదేశంలోని 400 కి పైగా నగరాల్లో ప్రత్యక్ష మరియు పరోక్ష పని అవకాశాలు వీటిలో ఉన్నాయి. ముఖ్యంగా, అమెజాన్ తన నెట్‌వర్క్‌లో వేలాది మంది మహిళా అసోసియేట్‌లతో పాటు 2000 పైగా పిడబ్ల్యుడిలకు (విభిన్నప్రతిభావంతులు) అవకాశాలను సృష్టించింది. రాబోయే పండుగ సీజన్ తయారీలో అమెజాన్ ఇండియా ఇప్పటికే ఈ కొత్త సహచరులలో ఎక్కువ మందిని ఆన్‌బోర్డు చేసింది. ఆస్ట్రేలియా, అమెజాన్. "మా కార్యకలాపాలన్నిటిలో, మేము అన్ని సహచరుల భద్రత మరియు శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తామని ఎఫ్‌సిఎస్‌లో పనిచేస్తున్న మనీషా సింగ్ అనే అసోసియేట్ అన్నారు.

అపోలో హాస్పిటల్స్ వన్‌బ్యాంక్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్

విశాలాంధ్ర - విశాఖపట్నం: భారతదేశంలోని ప్రముఖ ఆరోగ్య సంరక్షణ ప్రదాత అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్ ఈ రోజు దేశంలోని మొట్టమొదటి ఏఐ శక్తితో పనిచేసే కార్యాలయ బ్యాంకింగ్, వెల్నెస్ ప్లాట్‌ఫామ్ అయిన వన్‌బ్యాంక్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. వ్యక్తిగతీకరించిన, సాంకేతిక పరిజ్ఞానం-ప్రారంభించబడిన కొత్త ఎరాలో ప్రవేశించింది కార్పొరేట్ ఆరోగ్య పరిష్కారాలు.ఈ సహకారం అపోలో యొక్క విస్తృతమైన నివారణ, క్లినికల్ నైపుణ్యాన్ని వన్‌బ్యాంక్ యొక్క అధునాతన ఏ ఐ ఇంజిన్‌తో అనుసంధానిస్తుంది. రియాక్టివ్, ఇన్సూరెన్స్-బేస్డ్ హెల్త్‌కేర్ నుండి క్రియాశీల, ప్రిడిక్టివ్ వెల్నెస్‌కు సంస్థలకు మారడానికి సహాయపడుతుంది. ఉమ్మడి చొరవ పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చులు, ఉత్పాదకత నష్టం మరియు అభివృద్ధి చెందుతున్న శ్రామిక శక్తి అంచనాల గురించి ఇండియా ఇంక్ యొక్క పెరుగుతున్న సవాలును పరిష్కరిస్తుంది. "హెల్త్‌కేర్ ఎపిసోడిక్ జోక్యాలకు మించి నిరంతరాయంగా, వ్యక్తిగతీకరించిన మరియు నివారణగా మారాలి"

'సుందరం సర్కిల్' పేరుతో ప్రత్యేక కస్టమర్ సమావేశం

విశాలాంధ్ర - విశాఖపట్నం: సుందరం ఫైనాన్స్ ఆధ్వర్యంలో నగరంలోని బీచ్ రోడ్ లోని హోటల్‌లో ప్రత్యేకమైన కస్టమర్ మీట్ "సుందరం సర్కిల్"ను నిర్వహించారు. వేర్ లెగసీ మీట్స్ లాయల్టీ-అండ్ వెల్కమ్స్ ది నెక్స్ట్ జనరేషన్ అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమం, దీర్ఘకాల వాణిజ్య వాహన వినియోగదారులు, వారి తరువాతి తరాన్ని ఒక వేదికపైకి తీసుకువచ్చే లక్ష్యంతో జరిపినట్టు ఆ సంస్థ ప్రతినిధి టీఎస్ రావు తెలిపారు. అనుసంధానం, ప్రతిబింబం, మరియు భవిష్యత్ దిశగా సంభాషణలతో నిండిన ఈ సాయంత్రం సమావేశంలో సుమారు 50 మంది కి పైగా కస్టమర్లు పాల్గొన్నారు. ప్రపంచం వర్చువల్ సౌలభ్యం వైపు అడుగులు వేస్తున్నప్పటికీ, వ్యక్తిగత అనుబంధాల విలువను సుందరం ఫైనాన్స్ ఎల్లప్పుడూ ముందుంచుతుందని ఆయన చెప్పారు. కాంటాక్ట్ ఇది శాశ్వత కస్టమర్

సంబంధాల మూలస్తంభంగా నిలిచిందని, కస్టమర్-సెంట్రిసిటీ ఒక ధోరణిగా మారకముందే, 1924లోనే తమ వ్యవస్థాపకుడి తండ్రి సుందరం అయ్యంగార్ బస్సు రవాణా రంగంలో ఇటువంటి అనేక కార్యక్రమాలకు పునాదులు వేసి మార్గదర్శకత్వం వహించారన్నారు. సుందరం ఫైనాన్స్, సుందరం హోమ్, సుందరం మ్యూచువల్, రాయల్ సుందరం, సుందరం బిజినెస్ సర్వీసెస్ మరియు సుందరం ఆల్టర్నేట్స్ వంటి గ్రూప్ కంపెనీల ద్వారా సమగ్ర పరిష్కారాలను అందించడం ద్వారా, ఈ మొత్తం ఈవెంట్ సుందరం ఫైనాన్స్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.

భీమిలిలో వివాహితపై అత్యాచారం

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి మండలం మూలకుద్దులో దారుణం చోటు చేసుకుంది. వివాహితపై గ్రామానికి చెందిన కొయ్య రామకృష్ణ అత్యాచారం చేశాడు. అతనికి సహకరించిన ఒనుము శ్రీను నిందితుల్ని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు భీమిలి పోలీసులు తెలిపారు. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన కొద్దిరోజుల క్రితమే జరిగినా నిందితులు తప్పించుకోకుండా పోలీసులు విషయాన్ని గోప్యంగా ఉంచారు. నిందితులను అరెస్టు చేసి రిమాండుకు పంపనున్నట్లు భీమిలి సిఐ తిరుమలరావు తెలిపారు.

స్నేహ సంస్థ బాధితులు వివరాలు ఇవ్వండి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: స్నేహ సహకార సంఘంలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టనున్నట్లు కోపరేటివ్ శాఖ విచారణ అధికారి టి. నందన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సెక్షన్ 29(2) ఆంధ్రప్రదేశ్ పరస్పర సహకర సంఘం యక్ట్ 1995 ప్రకారం విచారణలో భాగంగా స్నేహ సంఘం నందు మదుపరుల వివారాలు, వారు ఎంత మొత్తలో మదుపు, ఏ సంవత్సరం లో చేసారు ,వారికి రావలసిన మొత్తం సొమ్ము వివరములు స్వీకరించబడును అన్నారు. సదరు సంఘంలో వారు సొమ్ము యొక్క బాండు వివరములతో డైమండ్ పార్కు వద్ద గల డివిజినల్ సహకార శాఖాధికారి వారి కార్యాలయము, డోర్ నెంబర్ 47-10- 7/, ద్వారకానగర్ నందు ఈనెల 21, 22 తేదీలలో సంప్రదించాలని కోరారు.

వైజాగ్‌కు ఫ్లాగ్ షిప్ టెక్ బీ ప్రోగ్రాంను తెచ్చిన హెచ్‌సీఎల్ టెక్

విశాలాంధ్ర - విశాఖపట్నం: ప్రముఖ అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ హెచ్ సి ఎల్ టెక్ తమ టెక్ బీ ఎర్లీ కెరీర్ ప్రోగ్రాంను వైజాగ్‌లోని హై స్కూల్ గ్రాడ్యుయేట్స్‌కు అందివ్వడానికి, టెక్నాలజీ పరిశ్రమలో కెరీర్స్‌ను రూపొందించే అవకాశం వారికి ఇవ్వడానికి ప్రణాళిక చేస్తోంది. టెక్ బీ అనేది హై స్కూల్ గ్రాడ్యుయేట్స్ కోసం రూపొందించబడిన పరివర్తనాపరమైన కార్యక్రమం. ఇది ఉన్నతమైన విద్యను పొందడానికి ప్రత్యక్షమైన టెక్నాలజీ శిక్షణను మిశ్రమం చేసే మోడల్ ను మీరు నేర్చుకుంటూనే విలక్షణమైన సంపాదనను అందిస్తుంది. ఈ ప్రోగ్రాం విద్యార్థులకు పరిశ్రమ-సంబంధిత నైపుణ్యాలను విద్యార్థులకు అందచేస్తుంది. విద్యాపరమైన పురోగతిని కొనసాగించడానికి వారికి వీలు కల్పిస్తుంది, టెక్నాలజీలో అంతర్జాతీయ కెరీర్స్ కోసం పునాదిని వేస్తుంది. "టెక్ బీ నైపుణ్య కార్యక్రమం కంటే ప్రత్యేకమైనది- టెక్ లో అర్థవంతమైన కెరీర్స్ ను రూపొందించడానికి లక్ష్యభరితమైన యువత కోసం ఇది ఆరంభోత్సవం", అని హెచ్‌సీఎల్ టెక్ సీనియర్ ఉపాధ్యక్షులు సుబ్బరామన్ బి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అన్నారు.

అడ్డగోలుగా జీవీఎంసీ 'లీగల్ సెల్ అధికారులు

సీనియర్ న్యాయవాది పాక సత్యనారాయణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: జీవీఎంసీలో అనేక తప్పిదాలు జరుగుతున్నాయని సీనియర్ న్యాయవాది పాక సత్యనారాయణ ఆరోపించారు. ఈ మేరకు ఆయన బుధవారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. స్టాండింగ్ కౌన్సిల్‌కు సంబంధించి జీవీఎంసీ గతేడాది డిసెంబర్ 12న 9241/2007పేరిట నోటిఫికేషన్ జారీ చేసినట్టు ఆయన గుర్తు చేశారు. సదరు నోటిఫికేషన్‌లో గ్రాస్ పాయింట్ ను ఎక్కడా చూపించకుండా కేవలం ఓసీ-1, బ్యాక్ వార్డ్ క్లాస్ గ్రూప్ ఏ-1, ఓపెన్ కేటగిరీ ఓసీ-1, మళ్లీ ఓపెన్ కేటగిరీ ఓసీ-1, ఎకనామికల్లీ వీకర్ సెక్షన్-1, ఓపెన్ కాంపిటేషన్ ఓసీ-1, బ్యాక్ వర్డ్ క్లాస్-1 అని చూపించారని, ఎక్కడా ఎస్సీ కేటగిరీకి చూపించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విచిత్రమే%శీ%టంటే గతంలో 2022, సెప్టెంబర్ 12న జారీ చేసిన నోటిఫికేషన్‌లో అదే ఆర్‌సీ నంబర్ 9241/7 జారీ చేశారని, ఆ వివరాల్ని పరిశీలించాలన్నారు. బ్యాక్ లాగ్ గ్రూప్ ఏ-1, ఓపెన్ కేటగిరీ, ఒక షెడ్యూల్డ్ క్యాస్ట్, ఎస్సీ ఉమెన్, బ్యాక్ వర్డ్ క్లాస్ గ్రూప్ బీ, షెడ్యూల్ క్యాస్ట్-1, ఓపెన్ కేటగిరీ ఓసీ-1, షెడ్యూల్ క్యాస్ట్ ఎస్సీ-1 అని చూపించారని గుర్తు చేశారు. 2022లో ఇచ్చిన నోటిఫికేషన్‌కు, ప్రస్తుత నోటిఫికేషన్‌కు పొంతన లేదని, ఇలా ఎందుకు జరుగుతోందో అధికారులే వివరణ ఇవ్వాల్సి ఉంటుందని పాక సత్యనారాయణ డిమాండ్ చేశారు. జీవీఎంసీలో ఏం జరుగుతోందన్నారు. ఈ రాష్ట్రంలో ఎస్సీలకు జీవించే అధికారం, హక్కులు లేవా అని ప్రశ్నించారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల్ని హరించేలా జీవీఎంసీ వ్యవహరిస్తోందని, తమకు రిజర్వేషన్ ఉందని, కానీ తమకు అవకాశం లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవీఎంసీ గతేడాది విడుదల చేసిన నోటిఫికేషన్ ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లదని స్పష్టం చేశారు. ఈ విషయమై తానిప్పటికే హైకోర్టును ఆశ్రయించానని, అయితే అవేవీ పట్టించుకోకుండా లీగల్ సెల్ అధికారులు నోటిఫికేషన్ జారీ చేయడమంటే కోర్టు ఉల్లంఘనేన్నారు. నోటిఫికేషన్‌ను సరిదిద్దకపోయినా, అదనపు అఫడివిట్‌తో రద్దు చేయకపోయినా తాను మళ్లీ కోర్టుకు వెళ్తానని సత్యనారాయణ హెచ్చరించారు. ఓపెన్ కేటగిరీలో మహిళా రిజర్వేషన్ చూపించక పోవడమంటే మహిళలకు అన్యాయం చేస్తున్నట్టేనని, రాజ్యాంగంలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ ఉన్నా దానిని అమలు చేయక పోవడం బాధాకరమన్నారు. 10శాతం ఉన్న వీకర్ సెక్షన్‌కు స్టాండింగ్ కౌన్సిల్ లో అవకాశం కల్పిస్తే 15శాతం ఉన్న షెడ్యూల్ క్యాస్ట్‌కు ఎందుకు అవకాశం కల్పించలేదో చెప్పాలన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ ఉన్నా వాళ్లకూ అవకాశం లేకుండా చేశారని, ఈ నోటిఫికేషన్ చెల్లదన్నారు. యావత్తు షెడ్యూల్ జాతికీ అన్యాయం జరిగే అవకాశమున్న ఈ నోటిఫికేషన్‌పై కమిషనర్ తక్షణమే దృష్టి సారించి, రద్దు చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న కౌన్సిల్‌లో 51వ అంశంగా కూడా దీనిని చూపించారని, 'రూల్ ఆఫ్ రిజర్వేషన్' అంశం హై కోర్టులో పెండింగ్‌లో ఉంటే ఎలా కౌన్సిల్‌లో చర్చకు పెడతారన్నారు. కోర్టులో ఈ అంశం చర్చకు వస్తే అధికారుల మెడకు చుట్టుకుంటుందన్న విషయాన్ని లీగల్ సెల్ అధికారులు మర్చిపోయారని తెలిపారు. జీవీఎంసీ ఇచ్చిన నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని అధికారుల్ని కోరారు.

16 ఏళ్ల బాలుడి కడుపులో ఫుట్‌బాల్ సైజ్ కణితి

- విజయవంతంగా కణితి తొలగించిన కిమ్స్ వైద్యులు



విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆడిపాడుతూ, చదువుకునే వయసు ఆ బాలుడిది. పదహారేళ్ల ప్రాయంలో ఉరకలెత్తే ఉత్సాహంతో ఉండాల్సిన ఆ బాలుడు నెల రోజుల నుంచి విపరీతమైన కడుపునొప్పితో బాధపడుతూ, తరచు జ్వరం వస్తుండడంతో నీరసించిపోయాడు. వేరే ఆస్పత్రులలో చూపించగా.. కాలేయంలో ఇన్ఫెక్షన్ ఉందని మందులు వాడారు. అయినా ఫలితం లేకపోవడంతో నగరం లోని కిమ్స్ సీతమ్మధార ఆస్పత్రికి తీసుకురాగా.. ఇక్కడ పరీక్షలు చేస్తే అది కేన్సర్ అని తేలింది. సీనియర్ జి ఐ, లివర్ సర్జన్ డాక్టర్ మురళీధర్ నంబాడ ఆ బాలునికి అరుదైన, సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేసి కణితిని తొలగించారు. డాక్టర్ మురళీధర్ సర్జరీ గురించి వివరిస్తూ బాలునికి పరీక్షలు చేయగా అతడికి అత్యంత అరుదైన కాలేయ కేన్సర్ వచ్చిందని తెలిసిందన్నారు. వైద్య పరిభాషలో మాలిగ్నెంట్ హెపాటిక్ యాంజియో మైలోలిపోమా అంటారని తెలిపారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ లాంటి పరీక్షలు చేసి, కణితి సరిగ్గా ఎక్కడినుంచి ఎక్కడివరకు ఉంది, ఏయే భాగాలను ఆక్రమించింది, ఎలాంటి పొజిషన్‌లో ఉందనే విషయాలను గుర్తించామన్నారు. వెంటనే శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించాం. శస్త్రచికిత్సకు దాదాపు ఆరున్నర గంటల సమయం పట్టిందని, 4.5 కిలోల బరువున్న ఆ కణితి.. దాదాపు ఫుట్‌బాల్ పరిమాణంలో ఉందన్నారు. శస్త్రచికిత్స అనంతరం బాలుడు వేగంగా కోలుకోవడంతో ఐదోరోజే డిశ్చార్జి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం కీమోథెరపీ ఆరు సైకిల్స్ పూర్తిచేసుకుని అతడు తన రోజువారీ కార్యకలాపాలను సాధారణంగానే చేసుకోగలుగుతున్నాడని వివరించారు. అత్యంత సంక్లిష్టమైన ఇలాంటి శస్త్రచికిత్సను సీతమ్మధారలోని కిమ్స్ ఆస్పత్రిలో విజయవంతంగా చేసి, తమ కుమారుడి ప్రాణాలు కాపాడినందుకు బాలుడి తల్లిదండ్రులు ఆస్పత్రి వైద్యులకు, సిబ్బందికి, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

వికలాంగుల పింఛన్ల తొలగింపుపై ఆవేదన

కార్యాలయం చుట్టూ ప్రదక్షిణాలు

విశాలాంధ్ర - పద్మనాభం: వికలాంగులకు పింఛన్లు మంజూరు చేస్తూ ఆశ కలిగించిన ప్రభుత్వం, ఇప్పుడు నిబంధనల పేరుతో పింఛన్లు రద్దు చేయడం పట్ల వికలాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఆనందపురం మండల కార్యాలయానికి చేరుకున్న వికలాంగులు సహాయకుల ఆధారంగా కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ తమ సమస్యలను వినిపించారు. గత 20 ఏళ్లుగా పింఛన్లు పొందుతున్న అర్హులైన వికలాంగుల పేర్లు తొలగించడంతో వారు తీవ్రంగా మానసిక వేదనకు గురవుతున్నారు. తిరగలేని స్థితిలో ఉన్న గుడ్డివారు, కుంటివారు, చెవిటివారు కార్యాలయాల్లో నిరాశతో ఎదురుచూస్తూ కనిపించారు. మరల దరఖాస్తులు చేసుకునేందుకు కార్యాలయానికి చేరుకుని "అర్హులైన వికలాంగుల పింఛన్లు తొలగించడం అన్యాయం" అని ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్రలో ఓటు చోరీ జరిగింది

ప్రియాంక దండి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: గత 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఓటు చోరీ జరిగిందనే అనుమానం ఉందని కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తరువాత కాంగ్రెస్ పార్టీకి దేశంలో ఆదరణ గణనీయంగా పెరిగిందని, ఆ ప్రభావం ఆంధ్రప్రదేశ్ మీద కూడ పడిందని, చాలా మంది ఈసారి కాంగ్రెస్ కి ఓటు వేస్తామని చెప్పారని, కేవలం విశాఖ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ కి 20 వేల నుండి 25 వేల ఓట్లు వస్తాయని అంచనా వేసినా అది జరగలేదన్నారు .గతంలోనే వెలగపూడి నియోజకవర్గంలో 30 వేల దొంగ ఓట్లు చేర్పించినట్లు ఆరోపణలు వచ్చాయని,జనసేన 2019 ఎన్నికల్లో కేవలం ఒక్క సీటుకి పరిమితం అయితే ఈసారి 21/21 అసెంబ్లీ, 2/2 ఎంపీ స్థానాలు కైవసం చేసుకోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు.2019 ఎన్నికలలో డిపాజిట్ కోల్పోయిన బీజేపీ 2024 ఎన్నికల్లో కేంద్రంలో 240 స్థానాలకే పరిమితం అయితే రాష్ట్రంలో 3 ఎంపీ స్థానాలు, ఏకంగా 8 శాసనసభ స్థానాలు గెలవటం వింతగా ఉందని అన్నారు. కూటమి గెలుపుకు బీజేపీ, కేంద్ర ఎన్నికల సంఘం కుట్ర పన్నాయని అనుమానం వ్యక్తం చేసారు. పోలింగ్ తరువాత సుమారు 12.5 శాతం తేడా రావడం ఓటు చోరీ జరిగిందనడానికి బలం చేకూరుస్తోందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికలపై విచారణ జరిపించాలని ప్రియాంక డిమాండ్ చేసారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి అన్ని పార్టీలు, ప్రజలు, సంఘ సంస్కర్తలు కలిసి రావాలని ప్రియాంక పిలుపునిచ్చారు.

సహకార రంగంలో అపూర్వ పురోగతి

విశాలాంధ్ర - విశాఖపట్నం: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన "సహకార్ సే సమృద్ధి" (సహకారంతో సంపద) సంకల్పాన్ని నెరవేర్చడంలో కేంద్ర సహకార మంత్రి అమిత్ షా ఏ లోటూ లేకుండా కృషి చేశారు. కొత్త సహకార మంత్రిత్వ శాఖ ఏర్పడిన ఈ నాలుగు సంవత్సరాలలో సహకార రంగంలోని లోపాలను గుర్తించి వెంటనే సరిచేసి, కొత్త దిశలో నడిపే విధంగా అనేక సంస్కరణలు చేశారు. దీన్ని "సహకార రంగంలోని రెండవ విప్లవం" అని పిలిచినా అతిశయోక్తి కాదు. సహకార రంగంలో పారదర్శకత మరియు సామర్థ్యాన్ని పెంచడానికి పీఏసీఎస్ కంప్యూటరీకరణ వేగంగా అమలు చేయబడిందని గుజరాత్ మాజీ మంత్రి దిలీప్ సంఘానీ అన్నారు. పాత సహకార చట్టాలలో సవరణలు చేసి కొత్త నిబంధనలు ప్రవేశపెట్టారన్నారు. మల్టీ స్టేట్ కోఆపరేటివ్ చట్టంలో అవసరమైన సవరణలు చేశారు. సహకార ఎన్నికల కోసం ప్రత్యేక కేంద్ర సహకార ఎన్నికల ప్రాధికార సంస్థను ఏర్పాటు చేశారు. ఈ నాలుగు సంవత్సరాలలో సహకార మంత్రిత్వ శాఖ చేపట్టిన 60 కంటే ఎక్కువ ప్రధాన కార్యక్రమాల వలన దేశవ్యాప్తంగా సహకార సంస్థలు లబ్ధి పొందుతున్నాయన్నారు.

భారత్ ఉత్పత్తుల శ్రేణి మెరుగుకు మారికో మీషో మాల్‌తో ఎంఓయూ

విశాలాంధ్ర - విశాఖపట్నం: మీషో మాల్, మారికో ప్లాట్‌ఫామ్‌లో వ్యక్తిగత సంరక్షణ, వెల్‌నెస్ బ్రాండ్‌లలో భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఈ అనుబంధంతో, పారాచూట్ అడ్వాన్స్‌డ్, పారాచూట్ అడ్వాన్స్‌డ్ బేబీ, లివోన్, కయా, బయో ఆయిల్, సెట్ వెట్ వంటి విశ్వసనీయ బ్రాండ్‌లు ఇప్పుడు టైర్-2 మార్కెట్‌లలో, అంతకు మించి మీషో యొక్క మాస్ వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. భారతదేశం అంతటా గృహాలకు ఉత్పత్తులకు యాక్సెస్‌ను విస్తరించడంపై మీషో, మారికో యొక్క విస్తృత దృష్టితో ఈ చర్య సరిపోయింది. ముందుకు సాగుతున్న మీషో, మరిన్ని బ్రాండ్‌లను ఆన్‌బోర్డ్ చేయడం, సరసమైన చిన్న ప్యాక్‌లు, క్యూరేటెడ్ కాంబోలను పరిచయం చేయడం, దాని పోర్ట్‌ఫోలియోను విస్తరించడం ద్వారా మీషోలో తన ఉత్పత్తుల కలగలుపును విస్తరించాలని యోచిస్తోంది.

గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5ను ఆవిష్కరించిన సామ్‌సంగ్

విశాలాంధ్ర - విశాఖపట్నం: భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్ సంగ్ భారతదేశంలో గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5 ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది అధిక-తీవ్రత వాతావరణంలో పనిచేసే వ్యాపార సంస్థలు, నిపుణులను శక్తివంతం చేయడానికి రూపొందించబడిన దృఢమైన, ఎంటర్‌ప్రైజ్-రెడీ టాబ్లెట్. 2024 ఫిబ్రవరిలో ఎక్స్ కవర్ 7 రగ్డ్ స్మార్ట్‌ఫోన్ విజయవంతంగా ప్రారంభించబడిన తర్వాత భారతదేశంలో గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5 ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్, తన ఉన్నత స్థాయి పనితీరుతో, రక్షణ, ప్రజా భద్రత, లాజిస్టిక్స్, తయారీ, ఆరోగ్య సంరక్షణ, రిటైల్, సేవలు వంటి డిమాండ్ ఉన్న, కఠినమైన రంగాల అవసరాలను తీరుస్తుంది. కఠినమైన పని పరిస్థితుల కోసం నిర్మించబడింది గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5 ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్ 8.0 అంగుళాల (20.32 సెం.మీ) హై-రిజల్యూషన్ డిస్‌ప్లేను 120 హెచ్ జెడ్ రిఫ్రెష్ రేట్‌తో కలిగి ఉంది. ఇది ఆక్టా-కోర్ ప్రాసెసర్ ద్వారా సున్నితమైన మల్టీ టాస్కింగ్, అధిక-ఇంటె న్సిటీ వర్క్‌లోడ్‌ల కోసం శక్తినిస్తుంది. 6జీ బీ /128 జీబీ, 8 జీ బీ /256జీ బీ వేరియబుల్ మెమరీ ఎంపికలతో ఉంటుంది. డిస్‌ప్లే అద్భుతమైన అవుట్ డోర్ విజిబిలిటీ కోసం ఆప్టిమైజ్ చేయబడిందని సామ్‌సంగ్ ఇండియా ఎంటర్‌ప్రైజ్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ పునీత్ సేథి అన్నారు.

ఏపీఎల్ సీజన్ -4లో మొదటి ఘట్టం విజయవంతం

విశాలాంధ్ర - పీఎం పాలెం: ఏపీఎల్ సీజన్ 4 మొదటి ఘట్టం విజయవంతంగా నిర్వహించామని ప్రీ మ్యాచ్ ప్లే ఆఫ్ బ్రీఫింగ్ నిర్వహించిన ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు తెలిపారు. ఏసీఏ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఏపీఎల్ సీజన్ -4 ప్రీ మ్యాచ్ ప్లే ఆఫ్ బ్రీఫింగ్ ఆయన మాట్లాడారు. ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ తో పాటు బ్రీఫింగ్ కార్యక్రమంలో పాల్గొన్న క్యాపిటల్ అమరావతి వైస్ కెప్టెన్ బి.అయ్యప్ప, తుంగభద్ర వారియర్స్ కెప్టెన్ కె.మహీప్ కుమార్, విజయవాడ సన్ షైనర్స్ ప్లేయర్ జి.ఎస్.పి.తేజ , భీమవరం బుల్స్ కెప్టెన్ హేమంత్ రెడ్డి పాల్గొన్నారు.

క్యాపిటల్ అమరావతి రాయల్స్, తుంగభద్ర వారియర్స్, విజయవాడ సన్ షైనర్స్, భీమరవం బుల్స్ ప్లే ఆఫ్స్ కి చేరాయన్నారు. లీగ్ మ్యాచ్ ల్లో ఆడి ప్లే ఆఫ్స్ కి చేరుకున్న నాలుగు టీమ్స్ కు ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు అభినందనలు తెలిపారు. ఏపీఎల్ సీజన్ - 4లోని మ్యాచ్‌లు చాలా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సాహకంగా, ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయన్నారు. ఏపీఎల్ సీజన్ -4 కి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. అనేక ప్రాంతాల నుంచి ప్రేక్షకులు మ్యాచ్ లు వీక్షించేందుకు భారీ సంఖ్యలో వస్తున్నారనీ, ఈ సీజన్ లో ప్లేయర్ పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులనే కాదని ,ఐపీఎల్ సెలక్టర్స్ ను ఆకట్టుకుంటుందన్నారు. ఈ సీజన్ లో పూర్తి అయిన లీగ్ మ్యాచుల్లో ఒక సెంచరీ నమోదు అయిందన్నారు. 6 గురు బ్యాట్స్ మ్యాన్స్ 90కి పైగా పరుగులు చేయుటం జరిగిందనీ, బౌలర్ పి.వి.ఎస్.ఎస్.రాజు అత్యధికంగా 11 వికెట్లు తీయటం జరిగిందన్నారు. అశ్విన్ హెబ్బర్ 6 ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 309 పరుగులు చేశాడని ,ఇందులో 25/6, 22/4 వున్నాయన్నారు. ఒక మ్యాచ్ లో ఒక్కొక్కరు నాలుగు వికెట్లు తీసిన బౌలర్స్ ఐదుగురు వున్నారనీ, ఉత్కంఠభరితంగా సాగుతున్న ఏపీఎల్ సీజన్ 4 కాంపిటేటివ్ స్పిరిట్ తో సాగుతుందన్నారు. ఏపీఎల్ సీజన్ 4 లో ఇప్పటి వరకు 359 సిక్సర్లు, 413 ఫోర్లు నమోదు అయ్యాయనీ, ఈ సీజన్ లో ప్రవేశపెట్టిన డి.ఆర్.ఎస్. సిస్టమ్‌ను కెప్టెన్స్ అందరూ ఉపయోగించుకున్నారని,ఐపీఎల్ టీమ్ సెలెక్టర్స్ ఏపీఎల్ లీగ్ మ్యాచ్ లు చూసేందుకు రావటం శుభపరిణామం అన్నారు. రాబోయే ఐపిఎల్‌లో ఆంధ్ర ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో ఉంటారని ఆశిస్తున్నామన్నారు. పలువురు క్రీడాకారులు మాట్లాడుతూ ఏపీఎల్ సీజన్ 4 చాలా బాగా జరుగుతుందనీ, ఏపీఎల్ ద్వారా క్రికెట్ క్రీడాకారులకు మంచి అవకాశం లభించిందనీ, ఏపీఎల్ సీజన్ 4 ఏ సి ఏ చాలా బాగా నిర్వహిస్తోందన్నారు. ఏపీఎల్ 4 లో అందరూ చక్కగా ఆడుతున్నారు. ఏపీఎల్ 4 క్వాలిటీ సీజన్ అవుతుందన్నారు. మీడియా మంచి సపోర్ట్ ఇస్తుందనీ, ఏపీఎల్ క్రికెట్ క్రీడాకారులకు టాలెంట్ చూపించుకోవటానికి మంచి ప్లాట్ ఫారంగా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.